



పులిచెర్ల మండలం మంగళంపేట బీట్‌లో ఏనుగుల గుంపు (ఫైల్ ఫొటో)

జనావాసాలకు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాల్లోకి వచ్చిన గజరాజులు వెనక్కి వెళ్లడం లేదు. అటవీశాఖ తూర్పు డివిజన్ ప్రాంతంలో 16 ఏనుగుల గుంపు నెల రోజులుగా తిష్ఠ వేశాయి. వీటితోపాటు తమిళనాడు నుంచి గతనెల 30వ తేదీన పశ్చిమ అటవీ డివిజన్‌లోకి వచ్చిన మరో 15 గజరాజులు కూడా కదలడం లేదు. పంటలపై దాడులు చేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అటవీ సమీప గ్రామాల వారికి, అటవీశాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎప్పుడేమి జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలో ఉన్నారు.

- చిత్తూరు సెంట్రల్, ఆంధ్రజ్యోతి

గజ..గజ



- తూర్పు అటవీ ప్రాంతంలో 16 ఏనుగుల గుంపు నెల రోజులుగా తిష్ఠ
- పశ్చిమంలోనూ ఐదు రోజులుగా కదలని 15 గజరాజులు
- పంటలపై దాడులతో నష్టపోతున్న రైతులు
- భయాందోళనలో స్థానికులు

అటవీశాఖ తూర్పు డివిజన్ పరిధిలోని పులిచెర్ల మండలం మంగళంపేట, ఐరాల బీట్లలోకి అక్టోబరు ఒకటో తేదీన ప్రవేశించిన 16 ఏనుగుల గుంపు అక్కడే తిష్ఠ వేశాయి. పలమనేరు సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఈ గుంపు 10-20 కిలోమీటర్ల పరిధిలోనే తిరుగుతున్నాయి. అలాగే తమిళనాడు సరిహద్దు నుంచి పశ్చిమ డివిజన్‌లో ఉన్న రాగిమానుపెంట బీట్‌లోని బంగారుపాళ్యం అటవీప్రాంతంలోకి గత నెల 30వ తేదీ వచ్చిన మరో 15 ఏనుగుల గుంపు కూడా కదలడం లేదు. తరచూ సమీప గ్రామాల్లోని పంటలపై దాడులు చేస్తుండటంతో రైతులతోపాటు స్థానికులూ భయపడుతున్నారు.

అటవీ అధికారులు శ్రమిస్తున్నా..

ఏనుగులను అభయారణ్యంలోకి పంపడానికి అటవీ అధికారులు, సిబ్బంది డీఎఫ్‌వో భరణి ఆధ్వర్యంలో రౌండ్‌ది శ్రమించినా.. ఫలితం నామమాత్రంగానే ఉంది. మరోవైపు రెండు ప్రాంతాల్లోనూ ఏనుగులు ప్రస్తుతం సంచరిస్తున్న ప్రాంతాల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించి, మృతి చెందకుండా కాపాడుతున్నారు. అదే సమయంలో అటవీ సమీప పొలాల్లోని పంటలను రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల ప్రజలనూ అప్రమత్తం చేస్తున్నారు. పశ్చిమ ఎఫ్‌ఆర్వో సెలవుపై వెళ్లడంతో రెండు డివిజన్లనూ తూర్పు డివిజన్ ఎఫ్‌ఆర్వో థామస్ సుకుమార్ పర్యవేక్షిస్తున్నారు.

పిల్ల ఏనుగుల వల్లేనా..?

గుంపులో పిల్ల ఏనుగులు ఉండటంతో తల్లి ఏనుగులు ఈ ప్రాంతం నుంచి వెళ్లడం లేదని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.



పులిచెర్ల మండలంలో రోడ్డుపై ఏనుగులు (ఫైల్ ఫొటో)

ఎల్లంకివారిపల్లెలో పంటలు ధ్వంసం



ధ్వంసమైన మామిడిచెట్లను పరిశీలిస్తున్న ఎఫ్ఎస్‌వో

కల్లూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లె పంచాయతీ పరిధిలోని పంటలను శనివారం రాత్రి ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. శుక్రవారం రాత్రి గడ్డంవారిపల్లె పంచాయతీలో పంటలను ధ్వంసం చేసిన ఏనుగుల గుంపు ఎల్లంకివారిపల్లె పంచాయతీ సమీపంలోని అటవీప్రాంతంలోకి చేరుకున్నాయి. శనివారం పగలంతా అక్కడే మాటువేసి.. రాత్రయ్యాక పొలాలపై పడ్డాయి. ఎల్లంకివారిపల్లెలోని పట్టాభినాయుడికి చెందిన ఆరు మామిడిచెట్లను విరిచేశాయి. మధునాయుడికి చెందిన 15 అరటి, కొబ్బరి, మామిడి చెట్లు, దాముకు చెందిన 15 అరటి చెట్లు, రాతి కూసాలను ఏనుగులు ధ్వంసం చేశాయి. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తినాయుడు కుమారులైన నారా రోహిత్, గిరీష్‌కు చెందిన మామిడితోటలోనూ చెట్లను ఇష్టానుసారంగా విరిచేశాయి. తోటకు అమర్చిన డ్రిప్ పైపులను ధ్వంసం చేసేశాయి. ధ్వంసమైన పంటలను మంగళంపేట ఎఫ్ఎస్‌వో మహమ్మద్ షఫి ఆదివారం పరిశీలించారు. సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.



ఎప్పుడూ లేనంత వానలు

- అక్టోబరులో 36.9 శాతం అధికంగా జిల్లాలో వర్షపాతం నమోదు

జిల్లాలో సాధారణంగా అక్టోబరులో వానలు తగ్గుముఖం పడతాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఇదే నెలలో ఎప్పుడూ లేనంతగా కురిశాయి. గత నెలలో 27 రోజులపాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లా సాధారణ వర్షపాతం 157.1 మి.మీ కాగా, 36.9 శాతం అధికంగా 215.1 మి.మీ నమోదయ్యింది.

- చిత్తూరు కలెక్టరేట్, ఆంధ్రజ్యోతి

కొన్నేళ్లుగా..

అక్టోబరులో కొన్నేళ్లుగా.. సగటులో 75 శాతం మాత్రమే వర్షాలు కురుస్తాయి. ఈ ఏడాది సగటుకు మించి 12 మండలాల్లో వానలు కురిశాయి. సగటుకులోపు ఆరు, మిగిలిన 14 మండలాల్లో సాధారణ వర్షం కురిసింది.

12 మండలాల్లో వర్షపాతమిలా..

మండలాల వారీగా.. ఐరాలలో 160.7 మి.మీకిగాను 417 మి.మీ (159 శాతం అధికం), పూతలపట్టులో 146.7కిగాను 332.2 (126శాతం అధికం), శాంతిపురంలో 141.4కిగాను 300.2 మి.మీ (112శాతం అధికం), తవణంపల్లెలో 150.3కిగాను 304.2 మి.మీ (102.4 శాతం అధికం) వర్షం కురిసింది.

ఆరు మండలాల్లో..

మండలాలవారీగా.. నగరిలో 179.7 మి.మీకిగాను 160.6 మి.మీ (10.6శాతం తక్కువ), పలమనేరులో 139.5కిగాను 128 మి.మీ (8.2శాతం తక్కువ), చిత్తూరు రూరల్‌లో 170.6కిగాను 160.6 మి.మీ (6.2శాతం తక్కువ), పుంగనూరులో 168.5కిగాను 161 మి.మీ (4.5శాతం తక్కువ), గుడుపల్లెలో 153.3కిగాను 147.6 మి.మీ (3.7శాతం తక్కువ), గంగవరంలో 157.4కిగాను 153.4 మి.మీ (2.5శాతం తక్కువ) వర్షపాతం నమోదైంది.

14 మండలాల్లో మోస్తరు వర్షం

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం 14 మండలాల్లో కురిసింది. పాలసముద్రంలో అత్యధికంగా 30.2, వెదురుకుప్పంలో అత్యల్పంగా 1.2 మి.మీ వర్షపాతం నమోదైంది. మండలాలవారీగా.. రొంపిచెర్లలో 26.2, ఐరాలలో 18, పెనుమూరులో 9, పుంగనూరులో 8.2, బైరెడ్డిపల్లెలో 5.2, గుడిపాలలో 4, పూతలపట్టులో 3.6, కార్వేటినగరం, గంగవరంలో 3.2, పలమనేరులో 3, శ్రీరంగరాజపురంలో 2.8, పెద్దపంజాణిలో 2 మి.మీ వర్షం కురిసింది.



నేలకొరిగిన వరి

ఐరాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఐరాల మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో వరి పంట నేల కొరిగింది. మండల వ్యాప్తంగా సుమారు పది ఎకరాల్లో పంట పూర్తిగా వాలి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికందిన పంట నోటికి అందలేదని కన్నీరుమున్నీరవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయాలని కోరుతున్నారు.

మొరుపల్లె వద్ద నేలవాలిన వరిపంట

కలెక్టరేట్‌లో నేడు 'పీజీఆర్ఎస్'

చిత్తూరు అర్బన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈకార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిల్లోనూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

పోలీసు కార్యాలయంలోనూ..

జిల్లా పోలీసు(పాత) కార్యాలయంలోనూ సోమవారం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందని ఎస్పీ మణికంఠ తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్వాడీలపై 'యాప్'ల భారం

- సరిగ్గా పనిచేయని ఫోన్లు, సహకరించని లబ్ధిదారులు

ఓవైపు యాప్‌ల భారం.. మరోవైపు సరిగ్గా పనిచేయని ఫోన్లు.. ఇంకోవైపు సైబర్ మోసాలతో ఓటీపీ చెప్పని లబ్ధిదారులు.. వెరసి అంగన్వాడీలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు నాణ్యత లేని ఫోన్లు ఇవ్వడంతో ప్రస్తుతం అవి సరిగ్గా పనిచేయడం లేదు. దీనివల్ల పౌష్టికాహార పంపిణీలో ఇబ్బందులు తప్పడం లేదు.

- చిత్తూరు అర్బన్, ఆంధ్రజ్యోతి

అంగన్వాడీ కేంద్రాల్లోని సరుకులు పక్కదారి పట్టకూడదని గర్భిణులు, బాలింతలకు, ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు ముఖ ఆధారిత (ఫేస్ రికగ్నిషన్) యాప్‌తో పంపిణీ చేస్తున్నారు.

ఓటీపీకి అవస్థలు: పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడానికి ఎఫ్ఆర్ఎస్, ఈకేవైసీ, మొబైల్ వెరిఫికేషన్ చేయాలి. పిల్లల పేరిట అనుసంధానమైన మొబైల్ నెంబర్లలో వివరాలు నమోదు చేస్తే ఓటీపీలు వస్తాయి. ఈ ఓటీపీలు చెబితే ఏదైనా జరుగుతుందేమోనని.. కొందరు తల్లిదండ్రులు చెప్పడం లేదు. ఒక ఇంట్లో ముగ్గురు పిల్లలుంటే ఇద్దరికే తల్లి ఫోన్ పని చేస్తుంది. ఇవన్నీ ఇలా ఉంటే.. సిగ్నల్స్ అందక అవస్థలు పడుతున్నామని అంగన్వాడీలు వాపోతున్నారు.

టీహెచ్ఆర్‌తోనూ ఇక్కట్లే..: సాధారణంగా టీహెచ్ఆర్ (టేక్ హోమ్ రేషన్) కోసం ఏడు నెలల నుంచి మూడేళ్లలోపున్న పిల్లలు కేంద్రాలకు రారు.వారి తల్లిదండ్రులు, బంధువులు వస్తారు.వారి ముఖచిత్రం ద్వారానే టీహెచ్ఆర్ పంపిణీ చేయాలి.ఒక్కో కేంద్రంలో ఇలాంటి పిల్లలు60 నుంచి 75 మంది వరకు ఉంటున్నారు.వీరందరి వివరాలు యాప్‌లో నమోదు చేసి ఇవ్వడం వర్కర్లకు తలకుమించిన భారంగా మారుతోంది.

కేంద్రాలు, లబ్ధిదారుల వివరాలు

అంగన్వాడీ కేంద్రాలు: 4768
మూడేళ్లలోపు పిల్లలు: 2,20,234
గర్భిణులు: 40,500
బాలింతలు: 28,242



4 యాప్‌లలో వివరాలు నమోదు చేయాలి

అంగన్వాడీ వర్కర్లు నాలుగు యాప్‌లలో సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోషణ ట్రాకర్స్ యాప్‌లో, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన బాల సంజీవని యాప్‌లో, గర్భిణులు, బాలింతల వివరాలను నెలలో మొదటి, మూడో శుక్రవారాల్లో ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో, 15 రోజులకోసారి మిల్క్‌యాప్‌లోనూ సమాచారాన్ని నమోదు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచేయక పోవడానికితోడు అవసరమైన నెట్ బ్యాలెన్స్ సరిపోవడం లేదని వర్కర్లంతా సొంత ఫోన్ల నుంచే అప్‌లోడ్ చేయాల్సి వస్తోందని తెలిపారు.

ఒకే యాప్‌లో నమోదు చేసే విధంగా చూడాలి

ఒకే యాప్‌లో వివరాలన్నీ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలి. పౌష్టికాహారం కూడా ప్రతినెలా ఐదో తేదీలోపు వస్తే రెండు, మూడ్రోజుల్లో పంపిణీ చేసేస్తారు. ఆ తర్వాత పిల్లలకు చదువు చెప్పడానికి అవకాశం ఉంటుంది. అలా కాకుండా నెలంతా పంపిణీ చేయడం, వాటిని యాప్‌లలో నమోదు చేస్తుండటం వల్ల పాఠాలు చెప్పలేకపోతున్నారు.

- అంగన్వాడీ యూనియన్ నేతలు

ఉమ్మడి జిల్లాకు 9000 సీసీ కెమెరాలు

- ప్రతి సబ్ డివిజన్‌కు ఒక డ్రోన్
- మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు పునరావృతం కాకూడదు
- అన్ని శాఖల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యం
- పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి అనిత



తిరుపతి(నేరవిభాగం), నవంబరు 3(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన పోలీసు వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర హోం మంత్రి అనిత తెలిపారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాకు 3 వేలు, తిరుపతి జిల్లాకు 6 వేలు చొప్పున తొమ్మిది వేల సీసీ కెమెరాల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి సబ్ డివిజన్‌కు ఒక డ్రోన్ అందజేస్తామన్నారు. ఇలా 25 సాధారణ, నైట్ విజన్ కెమెరాలున్న డ్రోన్లను అందించడానికి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి నగరం శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలోని సావేరి అతిథి గృహంలో ఆదివారం ఐజీ శ్రీధర్, డీఐజీ షిమోషి, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్పీలు సుబ్బరాయుడు, మణికంఠ చందోలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలతో మంత్రి దాదాపు 3.30 గంటల పాటు సమావేశమయ్యారు. స్మార్ట్ పోలీసు వ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎక్కడా గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ జరగకుండా చూడడానికి అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. చిన్నారులపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడే వారికి అదే రోజు ఆఖరి రోజు కావాలన్నారు. సోషల్ మీడియాలో అశ్లీల చిత్రాలు కట్టడికి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ క్రైం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నేరాల కట్టడి, స్మగ్లింగ్‌ను అరికట్టడం, పోలీసు వ్యవస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. అనంతరం పోలీసు శాఖ తరపున మంత్రి అనితని సన్మానించారు. ఎస్పీలు తీసుకుంటున్న చర్యలపై మంత్రి ప్రశంసించారు. తిరుపతి జిల్లాలో ప్రొటోకాల్, శాంతి భద్రతలు, నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ సుబ్బరాయుడును మంత్రి అనిత ప్రశంసించారు. తప్పు చేసిన అధికారుల పట్ల కఠినంగా ఉండారనడానికి నాలుగు నెలల్లో తీసుకున్న చర్యలే నిదర్శనమని ఆమె ప్రస్తావించారు. అనంతరం మంత్రి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

గంజాయి, మద్యం మత్తులో బరితెగింపు


- అయిన వారితోనే పొంచివున్న ముప్పు
- హోం మంత్రి అనిత ఆవేదన



మీడియాతో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

పుత్తూరు అర్బన్/వడమాలపేట, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మద్యం, గంజాయి మత్తులో మానవ మృగాలు బరితెగిస్తున్నారంటూ హోం మంత్రి అనిత అన్నారు. అయిన వారి నుంచే మహిళలకు, చిన్నారులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి నుంచి ఎలా రక్షించుకోవాలో తెలియడం లేదని ఆందోళన చెందారు. వడమాలపేట మండలంలో చిన్నారి హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఆమె తల్లిదండ్రులను ఆదివారం మంత్రి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.పది లక్షల చెక్కు అందజేశారు. నిందితుడికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. చిత్రపటంలో ఆ చిన్నారి చిరునవ్వును చూసి నివాళులర్పిస్తున్న సమయంలో మనస్సులో క్షమించమని కోరానన్నారు. బాధ్యతాయుతమైన పోస్టులో ఉన్న నాకు ఇటువంటి సంఘటన బాధించిందన్నారు. ఈ కేసును స్పెషల్ కోర్టుకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో జరిగిన అఘాయిత్యాలలో నిందితుల్ని 24 గంటల్లో అదుపులోకి తీసుకుని శిక్ష పడేలా చర్యలు చేపట్టామన్నారు. బెల్టు షాపుల విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యాచారాలు జరిగినా రాని వారందరూ.. నేడు వచ్చి రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరికాదని హితవు పలికారు. ఇలాంటి ఘటనలపై రాజకీయాలు మాట్లాడటం పట్ల దేవుడు క్షమించరన్నారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు. క్రైం రికార్డు చూస్తే గత ఐదేళ్లలో ఎన్నో ఘటనలు జరిగాయన్నారు. తమ ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడుతోందన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపామని, నార్కోటిక్ వింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రితో పాటు చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సల్, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీనివాసులు, ఆర్డీవో రామ్మోహన్, టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పలువురు నేతలు పాల్గొన్నారు.

తిరుపతి చిత్రకారుడికి ప్రథమ బహుమతి





ముక్తేశ్వర్ ఆలయ చిత్రం వేసిన చిత్రకారుడు చిరంజీవిని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఒంగోలులో ఆదివారం జరిగిన ఆర్ట్ ఫెస్ట్‌లో తిరుపతి చిత్రకారుడు చిరంజీవికి ప్రథమ బహుమతి దక్కింది. పెయింటింగ్‌లో జాతీయ స్థాయి అవార్డులు, ప్రపంచ రికార్డులు సాధించిన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వంద మంది ప్రముఖ ఆర్టిస్టులు ఆర్ట్ ఫెస్ట్‌లో పాల్గొన్నట్టు నిర్వాహకుడు శేషబ్రహ్మం తెలిపారు. 'ప్రాచీన భారత్' అంశం మీద చిత్రకారులు కాన్వాస్ పెయింటింగ్స్ ప్రదర్శన చేశారు. అందులో ముక్తేశ్వర్ ఆలయ పెయింటింగ్‌కు గాను తిరుపతి చిత్రకారుడు చిరంజీవికి ప్రథమ బహుమతి వచ్చిందని, అందుకుగాను రూ10,116 నగదు బహుమతి, చిత్రకళా భారతి పురస్కారాన్ని అందజేసినట్టు చెప్పారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

కిక్కిరిసిన ముక్కంటి ఆలయం




శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వారాంతపు సెలవులు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. సుమారు 30వేలమంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 1,849మంది, రూ.50ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా 3,171మంది భక్తులు దర్శించుకున్నారు. ఇక రూ.500 రాహుకేతు టిక్కెట్ల ద్వారా 2,529మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 919, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 286మంది, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 228మంది, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 68మంది భక్తులు దోషనివారణ పూజలు చేయించుకున్నారు. ఇక ఐదు రకాల ప్రసాదాలు కలిపి 18,673 అమ్ముడైనట్లు ఆలయ అధికారులు తెలిపారు.

- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి

నటించిన ప్రతి పాత్రకూ ప్రాణం పోయడం ఆయన ప్రత్యేకత. అందుకే వందకు పైగా పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించగలిగారు. నాటకరంగంలో ఔరా అనిపించుకుంటున్న ఆయన పేరు బుంగ మల్లికార్జున. చంద్రగిరి మండలం సానంబట్ల గ్రామానికి చెందిన ఈయన నాలుగు దశాబ్దాలుగా పాత్రోచితంగా నటిస్తూ అందరి మన్ననలందుకుంటున్నారు.











చంద్రమోహన్ నుంచి అందుకుంటున్న అవార్డు



తిరుపతి అర్బన్ (ఆంధ్రజ్యోతి)



నటనలోనూ ఆయన రైట్‌రైట్..

- వృత్తి,ప్రవృత్తుల్లో రాణిస్తున్న ఆర్టీసీ కండక్టర్ మల్లికార్జున

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు చిన్నప్పుడే ఎన్టీఆర్ పౌరాణిక పాత్రలు ప్రేరణగా నిలిచాయని చెప్పే మల్లికార్జున 1983లో బాలసుబ్రహ్మణ్యం వద్ద నటనలో శిక్షణ పొందారు. తొలిసారిగా ఎస్వీయూలో 'ఊహాజీవులు'లో కవి పాత్రతో నాటకరంగంలో ప్రవేశించారు. 'మంచంమీ్మదమనిషి' నాటకంలో వైద్యుడి పాత్ర అవకాశం వచ్చింది. తర్వాత వెనకతిరగకుండా నాటకాల్లో నిలదొక్కుకున్నారు. డిగ్రీ పూర్తయ్యాక 1988లో ఆర్టీసీ కండక్టర్‌గా చేరారు. ఉద్యోగం చేస్తూనే నాటకరంగంలో వివిధ అవకాశాలను అందిపుచ్చుకుని ప్రేక్షకుల మన్ననలకు పాత్రులయ్యారు. 1994లో 'భక్తమార్కండేయ' వీధినాటంలో 'యముడు' పాత్ర అద్భుతంగా పోషించారు. జానపద గురువు ప్రకాష్‌రాజు, పౌరాణిక గురువు సుందరబాబుల శిష్యుడిగా ఇరవై ఏళ్లగా విభిన్న పాత్రలతో రాణించారు. శ్రీనివాసకల్యాణం నాటకంలో మహావిష్ణువు, వరాహమూర్తిగా ద్విపాత్రాభినయం చేసేవారు. ఇప్పటి వరకు మల్లికార్జున వందకు పైగా పాత్రలు ధరించారు. దాదాపు 250 నాటకాల్లో పాలుపంచుకున్నారు.



కేంద్రమంత్రి చేతులమీదుగా మహాత్మగాంధీ అవార్డు



ఆర్టీసీ ఈడీ నుంచి అభినందనలు అందుకున్న మల్లికార్జున

ప్రేక్షకాదరణే అవార్డుగా..

మా గ్రామంలో పదిమంది నటులను తయారుచేశాను. వచ్చే ఏడాది రిటైర్ అవుతున్నా. తర్వాత పూర్తిసమయం నాటకాలకు వెచ్చిస్తాను. ఊపిరి ఉన్నంత వరక నాటకాలు వేస్తుంటాను.పెద్ద అవార్డులు రాలేదని బాధపడేవాడినికాను. ప్రేక్షకుల చప్పట్లే ప్రోత్సాహాన్నిచ్చేవి.

-మల్లికార్జున

వందకుపైగా అవార్డులు: కళామతల్లి పుత్రుడిగా మల్లికార్జున 25కి పైగా పురస్కారాలు అందుకున్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో కేంద్రమంత్రి మహమ్మద్‌ఖాన్ చేతులమీదుగా మహాత్మగాంధీ ఎక్స్‌లెన్స్ అవార్డు తీసుకున్నప్పుడు మధురానుభూతి కలిగిందంటారు మల్లికార్జున. వివిధ రాష్ట్రాల్లో రెండుసార్లు రాష్ట్ర ఉత్తమనటుడు, అభినయ గాన గంధర్వ లాంటి పలు విశిష్ట పురస్కారాలు అందుకున్నారు.

సివిల్ సర్వీస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

తిరుపతి(క్రీడలు), నవంబరు 3(ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జట్లను ఎంపిక చేసినట్లు డీఎస్‌డీఈవో సయ్యద్‌సాహెబ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 29, 30 తేదీలలో తిరుపతిలోని శ్రీనివాస క్రీడా సముదాయంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వారు ఈనెల 6నుంచి 9వ తేదీ వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలిలా...

● క్రికెట్ : ఎస్.వెంకటేశ్వర్(కలెక్టర్), కె.ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎ.సుబ్రహ్మణ్యం, ఎస్.లోకేశ్, కె.సురేష్, జి.పురుషోత్తం, ఎం.సురేష్, వి.తుకారాం, ఎస్.రమేష్‌నాయక్, మన్నెయ్య ●అథ్లెటిక్స్ : టి.యువజరాజ్, ఎం.సిసింధ్రి, కె.శివకుమార్, బి.గిరిబాబు, ఎస్.పవన్‌కుమార్, ఎస్.కె.జావిద్, ఐ.మణెయ్య, ఎస్.వి.సుబ్బయ్య, వి.తుకారాం, ఎ.చంద్రబాబు, కె.సురేష్, డి.పవన్‌కుమార్, సి.రెడ్డెమ్మ, పి.ప్రియాంక, పి.కుమారి. ●హాకీ : ఎం.ప్రసన్నలక్ష్మి, ఎస్.జ్యోత్స్న, ఎల్.భార్గవి, పి.ప్రియాంక, పి.వరప్రసాద్. ●కబడ్డీ : ఎస్.హేమనాథరాజ్‌కుమార్, ఎ.భారతి, ఎస్.అజరుద్దీన్, వి.హరిప్రసాద్. ●పవర్‌లిఫ్టింగ్ : ఎం.వెంకటేష్, ఎ.సాయిప్రదీప్, ఎస్.కె.జావిద్ ●స్విమ్మింగ్ : ఎస్.చంద్రబాబు, ఎస్.కె.జావిద్ ●టెన్నిస్ : ఎస్.శ్రీరాఘవ, ఎస్.రమేష్‌నాయక్ ●టేబుల్ టెన్నిస్ : రెడ్డిప్రసాద్, సుకుమార్, వి.కిరణ్, ఎల్.భార్గవి, ఎం.ప్రసన్నలక్ష్మి ●వాలీబాల్ : ఎస్.సాయికౌషిక్, ఎస్.మణిగండ, ఎం.సురేష్, డి.పవన్‌కుమార్, ఎస్.పవన్‌కుమార్, కె.ప్రసన్న, పి.కుమారి ●కుస్తీ : ఎం.హేమంత్‌కుమార్, ఎం.వేణు, ఎ.సాయిప్రదీప్, ఎస్.దర్శిని ●వెయిట్ లిఫ్టింగ్ : ఎ.కె.జావిద్ ●ఖోఖో : డి.పవన్‌కుమార్, ఎస్.ప్రవీణ్‌కుమార్, కె.సెల్వరాజ్, పి.ప్రియాంక ● బెస్ట్‌ఫిజిక్ : ఎం.వెంకటేష్, ఎస్.కె.జావిద్ ●యోగా : ఎ.సుబ్రహ్మణ్యం, ఎస్.మంజుల, జె.పుష్పలత, కె.వేదవతి, ఎం.సందీప్ ●క్యారమ్స్ : వి.శ్రీనివాసులు, ఎస్.లక్ష్మీకాంత్, ఎ.సుబ్రహ్మణ్యం, ఎస్.రమేష్‌నాయక్, సుకుమార్, ఎం.సందీప్, ఎస్.మంజుల, జె.పుష్పలత ●చదరంగం : ఎం.నరేంద్రనాథచౌదరి, బి.గిరిబాబు, ఎం.సందీప్, ఎస్.మంజుల, జె.పుష్పలత ●ఫుట్‌బాల్ : ఎం.నవీన్‌కుమార్, వినోద్‌కుమార్ ●బ్యాడ్మింటన్ : శశిభూషణ్‌రావు, కె.వి.నాగేంద్ర, పి.కల్యాణ్, కె.గోపీనాథ్, ఎస్.ప్రసాద్, అబ్దుల్ అజీజ్, కె.వేదవల్లి, సి.రెడ్డెమ్మ.

రూ.30కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా

- రహస్యంగా గదుల నిర్మాణం
- తిరుపతి రూరల్ టీడీపీ నేత నిర్వాకం



కబ్జా స్థలంలో నిర్మించిన గదులు



కాలువపై ఏర్పాటు చేసిన రోడ్డు

తిరుపతి అర్బన్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర శివారు ప్రాంతాల్లో భూమి విలువ ఆకాశాన్నంటుతుండడంతో భూ బకాసురుల కన్ను అటువైపు పడింది. గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా సాగిన కబ్జాల పర్వం కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతోంది. కాలువ పోరంబోకు, ప్రభుత్వ భూములను అన్వేషించి రెవెన్యూ అధికారుల సహకారంతో అక్రమించేస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం మంగళం గ్రామ లెక్క దాఖలు, సర్వే నెంబరు 114లో దాదాపు రూ.30కోట్లు విలువైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. మంగళం-శెట్టిపల్లె 80 అడుగుల ప్రధాన రహదారికి పడమర దిశగా తిమ్మినాయుడుపాళెం, మంగళం చెరువుల నుంచి వచ్చే కాలువకు ఎగువన ఈ భూమిపై కన్నేసిన టీడీపీ తిరుపతి రూరల్ మండల నేత రాత్రికి రాత్రే చదును చేసి, వరుస క్రమంలో మూడు గదులను నిర్మించేశాడు. మరిన్ని నిర్మించడానికి మెటీరియల్ సిద్ధం చేసుకున్నాడు. వాహనాల రాకపోకలకు అనువుగా కాలువపై సిమెంట్ పైపులు పరిచి రోడ్డు సైతం ఏర్పాటు చేసుకున్నారు. కాలువ పోరంబోకులో గతంలో నిర్మాణాలు చేపట్టినా రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో విరమించుకున్నారు. ఈ ప్రాంతం జనసంచారానికి కాస్త దూరంగా ఉండడంతో యథేచ్ఛగా నిర్మాణాలు చేసేస్తున్నారు. చుట్టుపక్కల మండలాల్లో రెవెన్యూ భూములకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నా ఇక్కడ మాత్రం కానరాలేదు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కృషి

- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్

రేణిగుంట, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కృషి చేస్తామని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చెప్పారు. రైల్వేశాఖ ఆధ్వర్యంలో జరిగే 'ఆన్ ది స్పాట్ స్టడీ టూర్' నిమిత్తం జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం దూరంతో ఎక్స్‌ప్రెస్‌లో రమేష్ సారథ్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు రేణిగుంట రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. వీరికి సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, డీఆర్‌ఎం విజయకుమార్, తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, అజయ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షురాలు తేజోవతి ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం రమేష్ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని తిరుపతి, రేణిగుంట, గుంతకల్లు, గూడూరు, విజయవాడ, విశాఖపట్టణంతో పాటు హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు, సదుపాయాలను కల్పించే దిశగా చేపట్టాల్సిన అంశాలపై రైల్వే అధికారులతో సోమవారం చర్చిస్తామన్నారు. అలాగే రైల్వేస్టేషన్ల తనిఖీ కూడా ఉంటుందన్నారు. అనంతరం బీజేపీ రేణిగుంట మండల బీజేపీ అధ్యక్షురాలు తేజోవతి సంత గేటు వద్ద వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనా ఇంత వరకు పనులు మొదలుపెట్టలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన తిరుపతికి బయలుదేరి వెళ్లారు.



రేణిగుంట రైల్వేస్టేషన్‌లో స్టాండింగ్ కమిటీ చైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

భీష్మయ్యనాయుడికి నేతల నివాళులు

- హాజరైన రాజకీయ, సినీ ప్రముఖులు

చంద్రగిరి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): టీటీడీ విశ్రాంత హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బొబ్బా భీష్మయ్యనాయుడు కుటుంబ సభ్యులను పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పరామర్శించారు. గత నెల 21వ తేదిన ఆయన అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన స్వగ్రామమైన చంద్రగిరి మండలం శేషాపురంలో కర్మక్రియలు జరిగాయి. విజయ్ ఎలక్ట్రానిక్స్ చైర్మన్ దాసరి జైరమేష్, తిరుపతి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, ఎస్సీవీ నాయుడు, కిమ్స్ హాస్పిటల్ ఎండీ బొల్లినేని భాస్కర్ రావు, సినీ నటుడు రఘుబాబు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీరపల్లి హేమాంబరధరరావు, గాలి రాజేంద్రనాయుడు, ఆర్సీపురం మాజీ జడ్పీటీసీ దేవానందనాయుడు, సుధాకర్‌చౌదరి, భూపాల్‌నాయుడు, కిమ్స్ హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ సీఎస్ నాయుడు, టీటీడీ మాజీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వాసుదేవనాయుడు తదితరులు హాజరయ్యారు. భీష్మయ్యనాయుడు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబీకులను పరామర్శించారు.



భీష్మయ్యనాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విజయ్ ఎలక్ట్రానిక్స్ చైర్మన్ దాసరి జైరమేష్

భీష్మయ్యనాయుడు కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, సినీనటుడు రఘుబాబు



వైసీపీ కౌన్సిలర్‌పై వీఆర్వో ఫిర్యాదు

సూళ్లూరుపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట రాఘవయ్యపేట వీఆర్వో నీలిమ వైసీపీకి చెందిన 20వ వార్డు కౌన్సిలర్ మునీంద్రబాబుపై ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల ఒకటో తేదీన 20వ వార్డు ఇసుకమిట్టలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సమయంలో తనను కౌన్సిలర్ అసభ్యంగా మాట్లాడి విధులకు ఆటంకం కలిగించాడని ఆమె పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై అసభ్యకర పోస్టులు

- వ్యక్తిపై కేసు నమోదు

చిల్లకూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌పై అసభ్యకరమైన పదజాలంతో పోస్టులు పెట్టిన వ్యక్తిపై ఆదివారం చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గూడూరు తూర్పువీధి ప్రాంతానికి చెందిన ఉన్నం వినీష్. టీడీపీ సీనియర్ నేత తానంకి నానాజీ ఫొటోతో ఫేస్ బుక్ ద్వారా ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తూ, అసభ్యకర పదజాలంతో దూషించి ప్రచారం చేశారు. తానంకి నానాజీ అందుబాటులో లేకపోవడంతో ఆయన డ్రైవర్ నాగరాజు ఫిర్యాదు మేరకు వినీష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మినీలారీ - ఆటో ఢీ: ఒకరి మృతి



మృతి చెందిన ఆటో డ్రైవర్

తిరుచానూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు ఫ్లైఓవర్ మీద మినీలారీ- ఆటో ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. తిరుచానూరు ఎస్‌ఐ అరుణ తెలిపిన వివరాలు మేరకు.. బీఎన్‌కండ్రిగ మండలం అలత్తూరుకు చెందిన మనోహర్(43) ఆటో నడుపుతుంటాడు. ఆదివారం తిరుచానూరు పద్మశాలి భవన్ వైపు నుంచి రాంగ్‌రూట్‌లో తాజ్ హోటల్ వెళ్లడానికి ఫ్లైఓవర్ ఎక్కాడు. అదే సమయంలో చంద్రగిరి నుంచి నాయుడుపేటకు వెళుతున్న మినీలారీ వచ్చి ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మనోహర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఇతడు చనిపోయాడు. ప్రమాదం జరిగాక 108 వాహనం సకాలంలో రాలేదని అక్కడున్న వాహనచోదకులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.52 కోట్లు

తిరుమల, నవంబరు3(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.52 కోట్లు లభించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శనివారం లెక్కించింది. ఈమేరకు ఆదాయ వివరాలను టీటీడీ ఆదివారం ఉదయం ప్రకటించింది. శనివారం 88.076 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 36,829 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

వైభవంగా తిరుమలనంబి శాత్తుమొర

తిరుమల, నవంబరు3(ఆంధ్రజ్యోతి): శ్రీవైష్ణవ భక్తుడైన తిరుమల నంబి శాత్తుమొర ఆదివారం వైభవంగా జరిగింది. శ్రీవారి తీర్థకైంకర్యాన్ని తిరుమలనంబి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆదివారం శ్రీవారి ఆలయం పక్కనే ఉన్న తిరుమలనంబి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామానుజాచార్యుల అంశతో జన్మించిన మనవాళ మహాముని శాత్తుమొర ఈనెల 6న జరుగనుంది. 9న అత్రి మహర్షి, పిళ్లైలోకాచార్య, పోయిగై ఆళ్వార్, శ్రీభూదత్తాళ్వార్ల తిరునక్షత్రోత్సవాలతో పాటు వేదాంత దేశికాచార్య శాత్తుమొర కూడా జరుగనుంది. 10న పేయాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, 11న యాజ్ఞవల్క్య జయంతి జరుగనున్నాయి. తిరుమల శ్రీవారికి ఏడాది పొడవునా అనేక ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా, శ్రీవారి పరమ భక్తుల తిరు నక్షత్రోత్సవాలు కూడా టీటీడీ ఘనంగా నిర్వహించడం విశేషం.

మంచి మనసున్న పురం

చిత్తూరు అసలు పేరు చిత్పురం. చిత్+పురం = చిత్పురం అంటే మంచి మనసున్న పురం అని అర్థం. ఆ తర్వాత చిత్తూరుగా మారింది. నార్త్ ఆర్కాడు జిల్లా నుంచి వందేళ్లకు మించి చరిత్ర కల్గిన చిత్తూరు జిల్లాకు కేంద్రంగా చిత్తూరు కొనసాగుతోంది. మన చిత్తూరు పేరు.. మరో నాలుగు రాష్ట్రాల్లోని ఐదు ప్రాంతాలకు ఉంది. ఔను.. రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ చిత్తూరు పేరుతో ప్రాంతాలున్నాయి. కేరళలో అయితే రెండు జిల్లాల్లో 'చిత్తూరు' ఉండటం విశేషం. ఇన్నిచోట్ల ఒకే పేరు ఉండటం వల్ల పిన్‌కోడ్ రాయకుంటే పోస్టల్ శాఖ సిబ్బంది ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు.

City/Town	District	State	Pincode
*Chittoor	Chittoor	AP	517001
Chittor	Chittorgarh	Rajasthan	312001
Chittoor	Palghat	Kerala	678101
Chittoor	Ernakulam	Kerala	682027
Chittoor	Salem	TN	637101
Chittoor	Udipi	Karnataka	576283

- చిత్తూరు కలెక్టరేట్, ఆంధ్రజ్యోతి

నాన్న.. గో స్లో..!

'నాన్న.. గో స్లో.. పది నిమిషాలు ఆలస్యమైన పర్వాలేదు.. క్షేమంగా ఇంటి రండి' అంటూ ఓ చిన్నారి బొమ్మతో కూడిన సూచిక బోర్డును ఆదివారం మొగిలి ఘాట్‌లో పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఏర్పాటు చేశారు. మొగిలి ఘాట్‌లో ప్రమాదాల నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఘాట్ ప్రమాదకరమని తెలుగు, కన్నడ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో ప్రయాణికులకు వినిపించేలా సౌండ్ సిస్టం కూడా ఏర్పాటు చేశారు. నిత్యం తమ సిబ్బంది గస్తీ కాస్తూ పగలు, రాత్రి ప్రమాదాల నివారణకు వాహనదారులకు సూచనలు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఘాట్‌లో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

- బంగారుపాళ్యం, ఆంధ్రజ్యోతి






ప్రత్యేకాలంకారంలో బోయకొండ గంగమ్మ - క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

చౌడేపల్లె, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం అమ్మవారి భక్తులతో ఆదివారం కిటకిటలాడింది. ఉదయాన్నే అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని స్వర్ణాభరణాలతో, పూలతో అలంకరించి, దూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ ఈవో ఏకాంబరం పర్యవేక్షించారు.

నైతిక విలువలతో విద్యను బోధించండి

యూటీఎఫ్ మహాసభల్లో టీచర్లకు ఎంపీ సూచన



ర్యాలీ నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పూతలపట్టు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) జిల్లా శాఖ నేతృత్వంలో పూతలపట్టులోని శ్రీవెంకటేశ్వరా కల్యాణ మండపంలో ఆదివారం ప్రారంభమైన 17వ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడమాలపేట మండలంలో జరిగిన అమానవీయ ఘటన నేపథ్యంలో విద్యార్థినులకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో తల్లిదండ్రుల వైఖరిలోనూ మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి, ఏపీజేఏసీ చైర్మన్ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జీవీ రమణ, రెడ్డెప్ప నాయుడు, సోమశేఖర్ నాయుడు, నాగరాజు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పూతలపట్టు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందున్న ఓ మహిళను ఆప్యాయంగా పలకరించి, ఆపై చేతులు వెనక్కి తిప్పి.. చంపేస్తానని బెదిరించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డిపల్లెకు చెందిన పూర్ణ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతను స్థానిక టోల్‌గేట్ సమీపాన ఉన్న వైఎస్సార్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఉదయం పూర్ణ ఇంట్లో లేని సమయంలో ఆయన భార్య భారతి ఇంటి ముందు పనులు చేసుకుంటోంది. ఈ సమయంలో గుర్తుతెలియని ఇద్దరు యువకులు చిత్తూరు - కడప జాతీయ రహదారిలో తమ ద్విచక్ర వాహనాన్ని ఆపారు. ఓ యువకుడు ఆమె వద్దకొచ్చి ఆప్యాయంగా పలకరించాడు. ఉన్నట్లుండి ఆమె చేతిని వెనక్కి తిప్పి, మెడలోని బంగారు గొలుసును ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరిస్తూ సుమారు రూ.లక్ష విలువ చేసే బంగారు గొలుసును లాక్కెళ్లిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

శాంతిపురం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుప్పం- పలమనేరు జాతీయ రహదారిలోని ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. రాళ్లబూదుగూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రామకుప్పం మండలం యానాది కాలనీకి చెందిన సుబ్రమణ్యం కుమారుడు షణ్ముగం ద్విచక్ర వాహనంలో కుప్పం వెళ్లి స్వగ్రామానికి బయల్దేరాడు. శాంతిపురం ఏపీ మోడల్ స్కూల్ వద్దకొచ్చేసరికి వి.కోట నుంచి కుప్పంవైపు వెళుతున్న వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో షణ్ముగం అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాను నిలపకుండా వేగంగా వెళ్లిపోతుండగా, స్థానికులు వెంబడించి కుప్పం పీఈఎస్ ఆస్పత్రి వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పంది మాంసం' కేసులో విచారణ వేగవంతం: డీఎఫ్‌వో

చిత్తూరు సెంట్రల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): 'పంది మాంసం' కేసులో పలమనేరు అటవీశాఖ అధికారులు వ్యవహరించిన తీరుపై విచారణ వేగవంతం చేసినట్లు డీఎఫ్‌వో భరణి తెలిపారు. ఆగస్టు 13వ తేదీన గంగవరం మండలం బండమీద జరావారిపల్లెకి చెందిన హరికృష్ణారెడ్డి, నాగరాజు, మల్లీశ్వర, కురప్పల్లెకి చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డిలు కల్లిబండపై పందిని కోసి మాంసం సిద్ధం చేశారు. అడవి పంది మాంసం అంటూ వీరిపై ఎఫ్‌బీవో హరున్‌బాషా కేసు నమోదు చేశారు. తాము ఊరపందిని కోశామని చెప్పినా.. కేసు కట్టారని, పైగా తమ వద్ద నుంచి రూ.1.60 లక్షలను అటవీశాఖ అధికారులు వసూలు చేశారని డీఎఫ్‌వోకు బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తున్నామని.. త్వరలోనే ఓ కొలిక్కి వస్తుందని డీఎఫ్‌వో ఆదివారం వివరించారు.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో జీఎం తనిఖీలు



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

తిరుపతి(సెంట్రల్) నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వేస్టేషన్‌లో ఆదివారం సాయంత్రం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు అరుణ్ కుమార్ జైన్ తనిఖీలు చేశారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. దక్షిణం వైపు నిర్మిస్తున్న భవనాలు, ఎయిర్‌కాన్ కోర్సులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. స్టేషన్‌లో పారిశుధ్యం పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ మేనేజరు విజయకుమార్, నిర్మాణాల విభాగం సీఈ సూర్యనారాయణ, తిరుపతి డిప్యూటీ సీఈ ఉపేంద్రకుమార్, రైల్వే భద్రతా దళాల ఏఎస్ఈ రాజగోపాల్ రెడ్డి, స్టేషన్ మేనేజరు డాక్టర్ కె.చిన్నప్పరెడ్డి, అధికారులు ప్రభాకర్, మాధవరావు, ఐపీఎఫ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి లీటర్ల సారా ఊట ధ్వంసం

గుడిపాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుడిపాల మండలంలోని రాసనపల్లె పరిసర ప్రాంతాల్లో తయారుచేస్తున్న సారా స్థావరాలపై ఆదివారం గుడిపాల పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. సారా విక్రయదారుల గురించి ఆరా తీశారు. సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

హిందూ ఆలయాలను విముక్తం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య వక్త శ్రీనివాసరెడ్డి, పాల్గొన్న ప్రముఖులు

తిరుపతి విద్య, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): హిందూ ఆలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తం చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహకార్యవాహ మాలపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇదే నినాదంతో 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభ సన్నాహక కార్యక్రమం తిరుపతిలోని ఓ పాఠశాలలో ఆదివారం జరిగింది. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించి స్వయం ప్రతిపత్తి కలిగిన ఓ ధార్మిక వ్యవస్థకు అప్పగించాల్సిన అవసరముందన్నారు. ఇందుకుగాను వెంటనే చట్టసవరణ చేయాలన్నారు. ఇదే డిమాండ్‌తో వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన హైందవ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభను జయప్రదం చేసేందుకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంఘ చాలక్ ఆనంద రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సభ్యులు నందిరెడ్డి సాయి రెడ్డి, విశ్వహిందూ పరిషత్ మహిళా ప్రముఖ్ మురాలమ్మ, జిల్లా కార్యవాహ ఈశ్వరయ్య, విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రముఖ్ భరణికృష్ణ, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల 16 క్షేత్రాలు పాల్గొన్నాయి.

బిర్యానీలో బొద్దింక

అవాక్కయిన వినియోగదారుడు - సోషల్ మీడియాలో పోస్టులు



తిరుపతి ఉపాధ్యాయనగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతి శెట్టిపల్లికి చెందిన ఓ వినియోగదారుడు ఆదివారం కావడంతో స్విగ్గీ యాప్ ద్వారా బస్టాండ్ సమీపంలోని ఒక హోటల్ నుంచి రూ.1,255ల విలువైన బకెట్ బిర్యానీ ఆర్డర్ చేశారు. బిర్యానీ ఓపెన్ చేసి చూడగా అందులో బొద్దింక కనిపించడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు. ఫొటోలు, వీడియోలు తీసి, సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

తనిఖీలు నాస్తి... కల్తీలు జాస్తి

తిరుపతిలో ఇలాంటి ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. రోజూ లక్షలాదిమంది యాత్రికులు వచ్చివెళ్లే నగరంలోని హోటళ్లలో నిరంతరం తనిఖీలు నిర్వహించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇలాంటి ఘటనలు వెలుగు చూసినప్పుడు మాత్రమే తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి, ఊరకుండిపోతున్నారు. ఫిర్యాదులు వచ్చిన హోటళ్ల నుంచి ఆమ్యామ్యాలు వసూలు చేసి, నామమాత్రపు చర్యలతో సరిపుచ్చుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల తిరుపతిలో ఓ పేరెన్నికగన్న హోటల్లోని ఆహార పదార్థాల్లో జెర్రి కనిపించడం వివాదాస్పదమైంది. తనిఖీలు చేయగా పాచిపోయిన ఆహార పదార్థాలు వెలుగుచూశాయి. దీంతో హోటల్‌ను సీజ్ చేశారు. హోటల్‌పై చర్యలు తీసుకోరాదంటూ పొరుగు రాష్ట్రానికి చెందిన మంత్రి స్థాయి వ్యక్తులు స్థానిక అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఇలా రాజకీయ ఒత్తిడులు కూడా హోటళ్లలో తనిఖీలకు అడ్డంకిగా మారుతున్నాయి.

జమిలి ఎన్నికలతో అధికారం మనదే

ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా భూమన ప్రమాణ స్వీకారం



తిరుపతి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జమిలి ఎన్నికలు 2027లో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని, కూటమి ప్రభుత్వ వ్యతిరేకతే మనల్ని అధికారంలోకి తీసుకొస్తుందని వైసీపీ ముఖ్యనేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలో ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా భూమన కరుణాకరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. భూమన సారథ్యంలో పార్టీ బలపడాలని వైసీపీ సీనియర్ నేతలు వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, అంబటి రాంబాబు, రోజా తదితరులు ఆకాంక్షించారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన అధ్యక్షుడు చెప్పారు. అందరి సూచనలతో ముందుకు వెళతామని చెప్పారు. జిల్లాలో వైసీపీ నాయకుల గ్రూపు రాజకీయాలపై మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అసంతృప్తి వ్యక్తంచేస్తూ, ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరారు. చంద్రగిరిలో మోహిత్‌ను ఓడించడానికి 25 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రమించారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రమాణోత్సవానికి హాజరుకాకపోవడంపై చర్చ జరిగింది. ఆయన కుటుంబ సభ్యుల వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి వెళ్లడంతో రాలేకపోయారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన పంపిన సందేశాన్ని కరుణాకరరెడ్డి చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ భరత్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మేయర్ శిరీష, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖలో స్మార్ట్ కార్డులొచ్చేస్తున్నాయ్

వాహనదారులకు తొలగనున్న ఇబ్బందులు



చిత్తూరు సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రవాణాశాఖలో మళ్లీ స్మార్ట్ కార్డులు వచ్చేస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ (డీఎల్) స్మార్ట్ కార్డులను కూడా వాహనదారులకు అందజేయలేక పోయింది. దీనివల్ల వాహనదారులు ఆన్‌లైన్ నుంచి ఆయా సర్టిఫికెట్లను ప్రింట్ తీసుకోవాల్సి వచ్చేది. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు స్మార్ట్ కార్డుల్లేని కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడిన సందర్భాలూ ఉన్నాయి.

ఈనెల నుంచి జారీకి ఆదేశం

కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్సీ, డీఎల్.. స్మార్ట్ కార్డుల జారీకి రవాణా శాఖను ఆదేశించింది. ఈనెల మొదటి వారం నుంచి వాహన్, సారథి పోర్టల్‌లో ఈ కార్డుల కోసం ఆప్షన్ ఇవ్వనున్నారు. దీనికి రూ.200 ఫీజుతోపాటు, స్పీడ్ పోస్టు చార్జి రూ.35 ఆన్‌లైన్‌లోనే తీసుకుంటారు. కాగా.. గతంలో స్మార్ట్ కార్డులు లేనివారి కోసం ప్రత్యేక ఆప్షన్ ఇవ్వనున్నారు. డూప్లికేట్ కార్డుకోసం దరఖాస్తు చేసుకుని స్మార్ట్ కార్డు పొందే అవకాశం ఉంది. మొత్తానికి త్వరలోనే వాహనదారుల చేతికి స్మార్ట్ కార్డులు అందనున్నాయి.

కన్నులపండుగలా ఆకాశదీపం




ఆకాశదీప పూజల్లో ఈవో తదితరులు - ఆకాశ దీపాన్ని ఎగురవేస్తున్న ఈవో తదితరులు

శ్రీకాళహస్తి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాల యంలో ఆదివారం ఆకాశదీపం కన్నుల పండు వగా వెలిగించారు. ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రతి రోజూ ఆకాశదీపాన్ని వెలిగించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆలయ వేదపండితులు ఊంజల్‌మండపం వద్ద కార్తీక దీపానికి పూజలుచేశారు. అనంతరం స్తూపానికి జ్యోతిని అమర్చి ఎగురవేశారు. భక్తులు ఆకాశ దీపాన్ని దర్శించుకున్నారు. ఈవో బాపిరెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు



ఇద్దరు కుమారులతో అదృశ్యమైన ధనుశ్రీ

మదనపల్లె అర్బన్, నవంబరు 3: ఇద్దరి పిల్లలతో కలిసి మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు మదనపల్లె తాలుకా సీఐ రామచంద్ర తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. మదనపల్లె పట్టణానికి చెందిన ధనుశ్రీ (32), ఇద్దరు కుమారులు డి.పార్థివ్ (10) డి.ధనుష్(8) కలిసి నవంబరు ఒకటో తేది నుంచి కనపడకుండా పోయారు. 11 ఏళ్ల క్రితం తంబళ్లపల్లెకు చెందిన ధనుశ్రీతో పీలేరు టౌన్ ఇందిర్మ కాలనీకి చెందిన దేవర భార్గవ్‌కు వివాహమైంది. ధనుశ్రీ కూలీ పనులకు వెళుతుండగా, భార్గవ్ సెంట్రింగ్ పనులకు వెళుతుండే వాడు. రెండు నెలలు క్రితం వారు తమ పిల్లలతో కలిసి మదనపల్లె పట్టణం మాయాబజార్, వివేకానంద మున్సిపల్ స్కూల్ వెనుకవైపు కాపురం ఉంటున్నారు. రెండు రోజులుగా కనపడకపోవడంతో బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ధనుశ్రీ తండ్రి మల్లికార్జున ఫిర్యాదు మేరకు ఆదివారం విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మదనపల్లెలో రోడ్ల విస్తరణకు శ్రీకారం

- నేలకొరుగుతున్న వందేళ్ల చింతవృక్షాలు
- పదిహేనేళ్ల తర్వాత మళ్లీ తెరపైకి విస్తరణ
- ఆక్రమణలు తొలగేనా..ట్రాఫిక్ తీరేనా..?



సీటీఎం రోడ్డులో చింతచెట్లను తొలగిస్తున్న కార్మికులు

మదనపల్లె, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలోని సీటీఎం రోడ్డులో గల వందేళ్ల చింతవృక్షాలు నేలకొరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ పేరు తో వీటిని తొలగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, దీనికి పరిష్కారానికి రోడ్ల వెడల్పు చేయడమే మార్గమని స్థానిక ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా చెబుతున్నారు. ఇందులో భాగంగా ఎక్కడ సభలు, సమావేశాల్లో పాల్గొన్నా..ట్రాఫిక్ సమస్యను ప్రస్తావిస్తూ, సమస్య పరిష్కారానికి సహకరించాలని అటు ప్రజలు, ఇటు వాహనదారులను కోరుతున్నారు. ఇందులో భాగంగా రెండురోజుల క్రితం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ట్రాఫిక్ సమస్యను వివరిస్తూ, ఎక్కడెక్కడ సమస్య ఉందో పట్టణంలో కలెక్టర్‌తో కలిసి పట్టణంలో పర్యటించారు. ఇందులో భాగంగా కదిరి రోడ్డు, బెంగళూరు బస్టాండు, సీటీఎం రోడ్డు, గాంధీరోడ్డు ఏరియాలలో పర్యటించి పట్టణవాసులకు ఎదురువుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ఏకరువు పెట్టారు. దీనికి పరిష్కారంలో భాగంగా రోడ్ల విస్తరణే శరణ్యమని భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, అటవీ, రోడ్లు, భవనాల శాఖ, విద్యుత్తు శాఖ అధికారులతో సంప్రదించినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం మొదట సీటీఎం రోడ్డులో రోడ్డు పక్కనున్న చింత చెట్లను తొలగిస్తున్నారు. కార్మికులు యంత్రాలు, మిషన్లతో కొమ్మలను తొలగించగా, భారీ క్రేన్‌తో వాటిని పక్కన పడేసే పనులు చేపట్టారు. ఇందుకోసం పాత ఎమర్జెన్సీ హాస్పిటల్ వద్ద, ఇటు బర్మావీధిక్రాస్‌లో ట్రాఫిక్‌ను మళ్లించారు. సోమవారం ఉదయం కూడా పెద్దమొత్తంలో వర్కర్లను పెట్టి చెట్లను తొలగించనున్నట్లు చెబుతున్నారు. నిజంగా సీటీఎం రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలంటే చింతవృక్షాలను మధ్యలో వదిలేసి రోడ్డుకు అటు, ఇటు ఉన్న ఆక్రమణలు తొలగిస్తే సరిపోతుంది. అలా కాకుండా ఆఫీసర్స్ క్లబ్ నుంచి చిత్తూరు బస్టాండు సర్కిల్ వరకూ ఉన్న 27-30 భారీ చింతవృక్షాలను తొలగించాల్సి వస్తోంది. పదిహేనేళ్ల క్రితం కూడా రోడ్డు విస్తరణ చేయాలని అప్పటి పాలకులు భావించినా..స్థానికుల అభ్యంతరాలు, కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో విస్తరణకు బ్రేక్ పడింది. రోడ్డు పక్కనున్న ఆక్రమణలను తొలగిస్తే తమకు అభ్యంతరం లేదని, పర్యావరణంతో పాటు పట్టణవాసులకు నీడనిస్తున్న చింతవృక్షాలను తొలగించడంపైనే స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఈ రోడ్డుకు మోక్షం లేదా ?



సదుంలోని కాలేజీ రోడ్డు గోతులమయమై ఇటు పాదచారులకు, అటు వాహనదారులకు ఇబ్బందిగా తయారైంది. ఇదే మార్గంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల, అయ్యప్పస్వామి ఆలయం ఉండడంతో రాకపోకలు ఉంటాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గోతులు పూడ్చి, రోడ్డుకు ఇరువైపులా దుకాణాల యజమానులు ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - సదుం

కనకదుర్గమ్మకు సారె సమర్పణ



అమ్మవారికి సారె తీసుకెళుతున్న భక్తులు

పలమనేరు, నవంబరు3 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు పాతపేటలో వెలసిన వేణుగోపాల స్వామి ఆలయం నుంచి ఆదివారం ఉదయం స్థానిక కనకదుర్గ ఆలయంలోని అమ్మవారికి భక్తులు సారె తీసుకెళ్లి సమర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సారెను బ్యాండుమేళాలతో కనకదుర్గ ఆలయానికి చేరుకుని అర్చకులకు సారె అందించారు. ఈ సారెను కనకదుర్గ అమ్మవారికి అలంకరించారు. అనంతరం భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు పరశురాం, కేవీ రమణ, కేవి. తిరుమలప్రకాష్, యువరాజు, ఉప్పుశెట్టి, మహిళా భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

కందూరులో పూర్వ విద్యార్థుల కలయిక



సోమల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం కందూరు హైస్కూల్‌లో 1991-92 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన వారు ఆదివారం కలుసుకుని నాటి గురువులను సన్మానించారు. నాటి తరగతి గదుల్లో తిరగాడిన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. కుటుంబసభ్యులను పరిచయం చేసుకుని స్థితిగతులు ఒకరినొకరు పంచుకున్నారు. నాటి గురువులు రాయప్పరెడ్డి, చంద్రమ్మ, పాపిరెడ్డి, విజయలక్ష్మి, రెడ్డెప్పనాయుడు, కుశలన్నలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమాలను రమణయ్య, మధునాయుడు, రెడ్డి ప్రసాద్, రాజగోపాల్, మనోహర్, శంకర్, రెడ్డిప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

కర్ణాటక మద్యం సీజ్ : ఇద్దరి అరెస్టు

శాంతిపురం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను రాళ్ళబూదుగూరు ఎస్‌ఐ నరేష్ ఆదివారం సీజ్ చేసి ఇద్దరును అరెస్టు చేశారు. ఆయన తెలిఎన వివరాల ప్రకారం శాంతిపురం మండలం 64పెద్దూరు పంచాయతీ గెనికపల్లె గ్రామ సమీపంలో ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంలో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించి పట్టుకుని విచారించగా గుడిపల్లె మండలం కనమలపల్లె గ్రామానికి చెందిన కె. సత్యవేలు, ఎం గిరిషులు రూ. 1,23,360 విలువ చేసే 3024 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు అక్రమంగా తరలిస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని వారు నడపుతున్న ద్విచక్రవాహనంను, అక్రమంగా తరలిస్తున్న మద్యంను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటు

పుంగనూరు, నవంబరు3(ఆంధ్రజ్యోతి)3: పట్టణంలోని కోనేటి వద్ద వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం ముందు ఆదివారం రాతి ధ్వజ స్తంభాన్ని అర్చకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధ్వజ స్తంభానికి పూజలు చేసి క్రేన్ సహాయంతో ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు రామచంద్రస్వామి, బాలసుబ్రహ్మణ్యంస్వామి, శివకుమార్, రాజేశ్, భక్తులు పాల్గొన్నారు.



ధ్వజ స్తంభం ఏర్పాటు చేస్తున్న అర్చకులు

కృష్ణాపురం రిజర్వాయర్‌కు జల హారతి



జల హారతి ఇస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

వెదురుకుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం కృష్ణాపురం రిజర్వాయర్‌కు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జల హారతి ఇచ్చారు. రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే దృష్టికి అక్కడి సమస్యల గురించి తెలియజేశారు. రిజర్వాయర్ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కార్వేటినగరం టీడీపీ మండలాధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, ప్రధానకార్యదర్శి రాజేంద్ర రెడ్డి, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బీగాల రమేష్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్థన్‌రాజు, కృష్ణాపురం రిజర్వాయర్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండయ్య, నాయకులు హేమంత్‌రెడ్డి, చిరంజీవి, సోమశేఖర్, శేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ సూరయ్యపాలెం గిరిజన కాలనీలో ఎమ్మెల్యే థామస్ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో పెరుమాళ్లపల్లె రాకర్స్ ఘన విజయం

యాదమరి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరుమాళ్లపల్లెలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ ఫైనల్ పోటీల్లో కోడిగుట్ట క్రాకర్స్ టీంపై పెరుమాళ్లపల్లె రాకర్స్ టీం ఘనవిజయం సాధించింది. దీపావళి పండుగను పురస్కరించుకొని అక్టోబరు 31న పెరుమాళ్లపల్లెలోని ఇరుపాక్షమ్మ క్రికెట్ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. 20 టీంలు పాల్గొనగా, ఆదివారం జరిగిన ఫైనల్‌లో పెరుమాళ్లపల్లె రాకర్స్ టీం 10 ఓవర్లలో 85 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కోడిగుట్ట క్రాకర్స్ టీం 10 ఓవర్లలో 80 పరుగులు చేయడంతో, పెరుమాళ్ళపల్లె రాకర్స్ టీం విజయం సాధించింది. విజేతగా నిలిచిన పెరుమాళ్లపల్లె రాకర్స్ టీంకు రూ.5999, రన్నర్స్‌గా నిలిచిన కోడిగుట్ట క్రాకర్స్ టీంకు రూ.2999 గ్రామ పెద్ద చంద్రశేఖర్ రెడ్డి ప్రదానం చేశారు.

గ్రీవెన్స్ డే రద్దు

కుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కుప్పం పట్టణంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు కడా పీడీ వికాస్ మర్మత్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేదీ తర్వాత ప్రకటిస్తామని చెప్పారు.

70 మందికి కంటి పరీక్షలు



పలమనేరు, నవంబరు3 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్రచికిత్సా శిబిరంలో 70 మందికి నేత్రపరీక్షలు నిర్వహించారు. చెన్నై శంకరనేత్రాలయ వైద్యుడు మురళి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 36 మందికి ఆపరేషన్లు అవసరమున్నట్లు గుర్తించారు. శంకరనేత్రాలయలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

పుంగనూరు రూరల్, నవంబరు3(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం చౌడేపల్లె మండలంలో చోటుచేసుకుంది. చౌడేపల్లె మండలం కాటిపేరికి చెందిన ఖాదర్‌బాషా కుమారుడు నౌషాద్(35) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆటో నడవకపోవడంతో అప్పులు చేయడంతో వారి నుంచి ఒత్తిడి రావడంతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

పుంగనూరు రూరల్, నవంబరు3(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం పుంగనూరు మండలంలో జరిగింది. భీమగానిపల్లె పంచాయతీ శాంతినగర్‌కు చెందిన వెంకటరమణ భార్య ఉమాదేవి(45) భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబంలో చిన్నచిన్న సమస్యలతో గొడవలు జరగడంతో ఆమె మనస్థాపం చెంది విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు.

రోగికి పింఛన్ అందజేత



పుంగనూరు రూరల్, నవంబరు3(ఆంధ్రజ్యోతి): తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న ఓ వృద్ధురాలికి పుంగనూరు మండల సచివాలయ సిబ్బంది నవీన్ పింఛన్ అందజేశారు. మంగళం పంచాయతీకి చెందిన సర్వతమ్మ అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న నవీన్ సొంత ఖర్చు పెట్టుకుని వెళ్లి పింఛన్ అందజేయడంతో పలువురు అయనను అభినందించారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

పుంగనూరు, నవంబరు3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కూరగాయల వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయనున్నట్లు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కూరగాయల వ్యాపారస్తుల సమావేశంలో టీడీపీ నాయకులు సీవీ.రెడ్డి, సుహేల్‌బాషాలు మాట్లాడుతూ వారపు సంతగేటు, కూరగాయల వ్యాపారులు, రైతుల సమస్యలను టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యాపారస్తులు గఫూర్, అన్వర్‌ఖాన్, మహ్మద్, ఇలియాజ్, హిమాయత్, ఇబ్రహీం, గౌస్‌బాషా, చాంద్‌బాషా, ఖాదర్ బాషా, హైదర్, టీడీపీ నాయకులు పోలీస్‌గిరి, అబ్బాస్, నౌషాద్, సద్దాం, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కారును ఢీకొన్న మోటర్ సైకిల్

● ఇద్దరికి తీవ్ర గాయాలు

గుడిపాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిలోని ఎంసీఆర్ క్రాస్ వద్ద ఆగివున్న కారును మోటర్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వేలూరు వైపు వెళ్తూ మార్గమధ్యంలో ఆగివున్న కారును, అదేవైపుగా వెళ్తున్న మోటర్ సైకిల్ ఢీకొంది. ఈ ఘటనలో మోటర్ సైకిల్‌పై వెళ్తున్న ప్రకాష్, కిరణ్‌కుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆటో ఢీకొని ఒకరి మృతి

బంగారుపాళ్యం, నవంబర్ 3(ఆంధ్రజ్యోతి): ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని అండారెడ్డిపల్లి ఆది ఆంధ్రవాడకు చెందిన రాజా(55) ఆర్.ఆర్.నగర్ వద్ద రోడ్డు దాటుతుండగా బంగారుపాళ్యం నుంచి వెంకటగిరికి వెళుతున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజా తలకు తీవ్ర గాయాలు కావడంతో బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించి, మెరుగైన వైద్య నిమిత్తం 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజా మృతి చెందాడు. బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

పాలసముద్రం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్ఆర్ఆర్ కండ్రిగలో దీపావళి పండుగ రోజు ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన గణపతి నాయుడు భార్య దొరసానమ్మ(67) ఆదివారం మృతి చెందినట్లు పాలసముద్రం ఏఎస్ఐ రవి తెలిపారు. పండుగ రోజు తమిళనాడులోని అత్తిమంజేరిపేటకు చెందిన ఏకాంబరం కుమారుడు జీవ ద్విచక్ర వాహనంలో వేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.

త్వరలో ఆటోనగర్ ఏర్పాటు : ఎమ్మెల్సీ కంచర్ల



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల

కుప్పం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో వివిధ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం త్వరలోనే ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్.మునిరత్నం, టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌లు అన్నారు. కుప్పంలోని చంద్రన్న కార్మిక భవన్‌లో ఆదివారం వారు వివిధ కార్మిక సంఘాలు, కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోనగర్ కోసం కుప్పంలోని కార్మికులు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నారన్నారు. వారి కల నేరవేరే రోజు దగ్గరలోనే ఉందన్నారు. స్థలం కోసం అన్వేషణ జరుగుతోందని, అనువైన స్థలంలో ఆటోనగర్ ఏర్పాటు చేసి కార్మికులకు అంకితమిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాల గురించి వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్మిక సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలి



దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతున్న మురళి

పలమనేరు, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పీడబ్ల్యూడీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి పిలుపునిచ్చారు. ఆదివారం పలమనేరులో ఆశాజ్యోతి దివ్యాంగుల నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం పలమనేరు లయన్స్‌క్లబ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. జాతీయ మానవహక్కుల సంఘం నాయకుడు డీపీ మునిరత్నం మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల కోసం మానవహక్కుల సంఘం కూడా నిరంతరం పోరాడుతుందన్నారు. బహుజన పార్టీ నాయకుడు శివాడిగోవిందు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు కూడా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కొంత మంది దివ్యాంగులకు వీల్ ఛైర్స్, వినికిడి యంత్రాలు, ఊతకర్రలు, బ్లైండ్‌స్టిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ, శివకుమార్, సోమశేఖర్, చెంచులక్ష్మి, కాంచన, రమణ, రమేష్, రామానాయుడు, భూలక్ష్మి, హరికృష్ణ, సుబ్రమణ్యం, కనకమ్మ, దొరబాబు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేసేలా ఉండాలి

● శతావధాని ఆముదాల మురళి



'గండకి' పద్యకావ్యాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

గంగవరం, నవంబరు3(ఆంధ్రజ్యోతి): సాహిత్యం అనేది సమాజాన్ని ప్రభావితం చేసేలా ఉన్నప్పుడే ఆది చిరకాలం గుర్తుంటుందని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి అన్నారు. ఆదివారం స్థానిక కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఆర్. మాధవరెడ్డి రచించిన "గండకి" పద్యకావ్య ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గంగానదికి ఉపనది అయిన "గండకి" పూర్వ వృత్తాంతాన్ని తీసుకొని ఒక కావ్యం రచించడం గొప్ప విషయమన్నారు. గండకి అనే వేశ్య విష్ణు భక్తితో నదిగా మారి విష్ణువును తన గర్భంగా సాలగ్రామంగా పొందిన కథను అద్భుతమైన పద్యకావ్యంగా మలచిన మాధవ రెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం గండకి రచయిత మధవరెడ్డి దంపతులకు దుశ్శాలువాతో, పూలమాలలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసీనాథం నాయుడు, పుష్ప, ప్రముఖ ప్రవచనకర్త గుమ్మడి జమరామిరెడ్డి, ఆచార్య డి.రాధాకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, రామిరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్ర మూర్తి, వసంత, తుషారభారతి, ఎం.నాగ రాజు, బాలకృష్ణ, ధనంజయ, విజయ్, సయ్యద్ మొహిద్దీన్, చంద్రశేఖరయ పాల్గొన్నారు.

పిల్లలను సన్మార్గంలో నడిపించాలి



పుంగనూరు చర్చిలో పిల్లలతో కలసి ప్రార్థన చేస్తున్న పాస్టర్ రాజేశ్‌నిమ్రోద్

పుంగనూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తమ పిల్లలను చిన్నప్పటి నుంచి సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని పాస్టర్ రాజేశ్‌నిమ్రోద్ అన్నారు. ప్రపంచ పిల్లల దినోత్సవాన్ని ఆదివారం పుంగనూరు చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్లు, యూట్యూబ్‌లకు బానిసలైతే కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచి మంచి నడివడికలను నేర్పిస్తే సమాజం బాగుంటుందన్నారు. కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు ఆటపాటలకు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. చర్చిలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బైబిల్ పఠించి ఏసుక్రీస్తు పిల్లల పట్ల కలిగిన ప్రేమానురాగాలు గురించి నిత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ఎస్తేరు రాణి, తనులతచ హేంద్రీహేమంత్, చర్చి కార్యదర్శి రవికుమార్, భరత్‌భూషన్, సురేశ్, దేవప్రకాశ్, రాజకుమారి, సువర్ణ, సుకన్య, హేమలత పాల్గొన్నారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

పుంగనూరు రూరల్, నవంబరు3(ఆంధ్రజ్యోతి): పుంగనూరు మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఆదివారం మండలంలోని మంగళం, మంగళంకాలనీ, గెరిగెపల్లె తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ టీడీపీలో రూ. 100 చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ. 5లక్షలు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. కార్యకర్తలు మృతి చెందితే అంత్యక్రియ ఖర్చులకు రూ. 10వేలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, రమణ, మాధవరెడ్డి, సంజీవ, సోము, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వ నమోదు చేస్తున్న టీడీపీ శ్రేణులు

గార్గేయ నదిపై కల్వర్టు పనులు



గార్గేయ నదిపై తాత్కాలిక కల్వర్టు నిర్మాణ పనులు

సోమల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పెద్దఉప్పరపల్లె-పేటూరు మార్గంలో గార్గేయ నదిపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు రెండు పర్యాయాలు భారీ వర్షాలతో కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే ఏడు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో టీడీపీ నేతలు సుబ్రమణ్యంనాయుడు, వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు చొరవ తీసుకుని తాత్కాలిక పనులు చేపట్టారు. ఆదివారం పీఆర్ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే జీడిరేవుల వంక ఉధృతంగా ప్రవహించి కల్వర్టు కొట్టుకుపోవడంతో కొద్దిరోజులుగా ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు నడపలేకపోయారు. చిన్నఉప్పరపల్లె మాజీ ఎంపీటీసీ రమేశ్‌నాయుడు చొరవతో తాత్కాలిక కల్వర్టు పనులు పూర్తి చేయడంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరణ జరిగింది.

చెన్నపట్నం చెరువు తూము లీకేజీ



సోమల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి):: మండలంలోని చెన్నపట్నం చెరువు తూము లీకేజీతో నీళ్లు వృథాగా పోతై వరి పొలాల్లో ప్రవహిస్తున్నాయి. ఏడాది క్రితం తూము లీకేజీతో చెరువులోని నీళ్లు వృథాగా పొలాలపై వెళ్లాయి. ఈ క్రమంలోనే గ్రామస్తులు తాత్కాలిక పనులు చేశారు. శాశ్వత పనులు చేయకపోవడంతో ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఎగువన ఉన్న చెరువుల నుంచి చెన్నపట్నం చెరువుకు నీళ్లు రావడంతో మిట్టతూము నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. అప్పట్లో మాజీ సర్పంచు పాయల వెంకట్రామయ్య రూ. 50వేలు విలువ చేసే తూము పరికరాలు అందజేశారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు ఆ పరికరాలను అమర్చకపోవడంతో ప్రస్తుతం కురిసిన వర్షాలకు చెరువుకు నీళ్లు చేరి తూము లీకేజీతో మళ్లీ నీళ్లు వృథాగా పోతున్నాయి.

గురజాలకు సన్మానం



పలమనేరు, నవంబరు3(ఆంధ్రజ్యోతి) : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌ను ఆదివారం పలమనేరులో కమ్మసంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పలమనేరు మీదుగా తమిళనాడులోని గుడియాత్తం వెళ్తున్న గురజాల జగన్మోహన్‌ను కమ్మసంఘం నాయకులు స్వాగతం పలికి అనంతరం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు, కమ్మసంఘం నాయకుడు కన్నయ్యనాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యేలు


సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు మురళీమోహన్, పులివర్తి నాని

ఐరాల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తోందని పూతలపట్టు, చంద్రగిరి ఎమ్మెల్యేలు మురళీమోహన్, పులివర్తి నాని అన్నారు. ఆదివారం మల్లారపల్లెలోని మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు స్వగృహంలో టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు నెరవేరుస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు త్వరలో ఉద్యోగావకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఐరాలలో వర్షాలు కురిసి వంక సాగితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను తీర్చడానికి తహసీల్దార్ కార్యాలయం వద్ద నేల వంతెనను తొలగించి పెద్ద వంతెనను నిర్మించడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, జడ్పీటీసీ సుచిత్ర, నాయకులు హరిబాబు నాయుడు, ఎంఎన్ చౌదరి, కొల్లా రమేష్ నాయుడు, మణి నాయుడు, గంగారపు గోపి, చంద్రశేఖర్‌రెడ్డి, ధనంజయ నాయుడు, రంజిత్‌రెడ్డి, లోకనాథరెడ్డి, వాసుదేవరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం నాయుడు, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఎస్‌ఆర్‌పురంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శ్రీరంగరాజపురం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్‌లో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఎంఈవో అరుణాచాలంరెడ్డి, మాజీ ఎంఈవో సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కోదండ, చంద్రశేఖర్, జయచంద్ర, రామచంద్ర, నీలవర్ణం నాయుడు, గోవిందరాజులకు పూలమాల వేసి సన్మానించారు. పూర్వవిద్యార్థులు సింహాద్రి, తిరుమల, భాగ్యరాజ్, చెంగారెడ్డి, ధనలక్ష్మి, చిలకమ్మ, గిరిజ, హేమవతి, జయంతి, కవిత, లీలావతి, రజని, రేవతి, రామయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం


రామచంద్రారెడ్డి, గురునాథయ్య, దేశయ్య

వెదురుకుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ శాఖ వెదురుకుప్పం మండల అధ్యక్షుడిగా టి.రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లంలో ఆ శాఖ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఎన్నికల పరిశీలకులు డి.పీతాంబరరెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా పి.గురునాథయ్య, గౌరవాధ్యక్షుడిగా జి.దేశయ్య, కోశాధికారిగా టి.హిమగిరి, మహిళా ప్రధాన కార్యదర్శిగా పి.లీలావతి, సహా అధ్యక్షురాలుగా బి.కల్పన, సహా అధ్యక్షుడిగా మర్దాల శ్రీనివాసులును ఎన్నుకున్నారు. సీపీఎస్ కన్వీనర్‌గా బి.రెడ్డెమ్మను ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు.

పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ అమెరికా పర్యటన

● ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సాగిందని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్త కంపెనీలు, పెట్టుబడులు రాలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని తెలిపారు. మరోవైపు నారా లోకేష్ వారం రోజులపాటు అమెరికాలో విస్తృతంగా పర్యటించి మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ ఇండియా, యాపిల్, సేల్స్ ఫోర్స్ తదితర ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై పెద్దఎత్తున ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానించారని తెలిపారు. లాస్ వేగాస్‌లో 23 దేశాలకు చెందిన 2300 మంది చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక వేత్తలు పాల్గొన్న 'ఐటీ సర్వ్‌ సినర్జీ స్టమ్ సమిట్‌లో పాల్గొని ఏపీలో పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలంతా వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు.

క్రికెట్‌లో పెరుమాళ్లపల్లె రాకర్స్ ఘన విజయం


ట్రోఫీతో పెరుమాళ్లపల్లి రాకర్స్

యాదమరి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరుమాళ్లపల్లె గ్రామంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ ఫైనల్ పోటీల్లో కోడిగుట్ట క్రాకర్స్ టీంపై పెరుమాళ్లపల్లె రాకర్స్ టీం ఘనవిజయం సాధించింది. దీపావళి పండుగను పురస్కరించుకొని అక్టోబరు 31న పెరుమాళ్లపల్లెలోని ఇరుపాక్షమ్మ క్రికెట్ మైదానంలో యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 20 టీంలు పాల్గొనగా, ఆదివారం జరిగిన ఫైనల్‌లో పెరుమాళ్లపల్లె రాకర్స్ టీం 10 ఓవర్లలో 85 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కోడిగుట్ట క్రాకర్స్ టీం 10 ఓవర్లలో 80 పరుగులు చేయడంతో, పెరుమాళ్లపల్లె రాకర్స్ టీం విజయం సాధించింది. విజేతగా నిలిచిన పెరుమాళ్లపల్లె రాకర్స్ టీంకు రూ.5999, రన్నర్స్‌గా నిలిచిన కోడిగుట్ట క్రాకర్స్ టీంకు రూ.2999 గ్రామ పెద్ద చంద్రశేఖర్ రెడ్డి ప్రదానం చేశారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శోభాయమానంగా వార్షిక పవిత్రోత్సవాలు


పూర్ణాహుతి ఇస్తున్న అర్చక బృందం

చిత్తూరు కల్చరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని కోదండ రామాలయంలో గత మూడు రోజులుగా స్వామివారి వార్షిక పవిత్రోత్సవాలు శోభాయమానంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఆదివారం స్వామివారికి నిత్య తిరువారాధన, యాగశాల చతుస్థార్చన, పూర్ణాహుతి నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో సుబ్రమణ్యం నాయుడు, వేద పండితులు, అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై వైసీపీ ఆరోపణలు నిరాధారం: టీడీపీ

చిత్తూరు సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలు, ఫేక్ ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసూయతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. జగన్ పాలనలో జరిగిన అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు, ప్రజా వ్యతిరేక పాలనను గుర్తించిన ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి, ఆయనకు ప్రతిపక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదని చెప్పారు. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు.

పురాణ ఇతిహాసాలు సాంస్కృతిక ప్రతిబింబాలు

చిత్తూరు కల్చరల్, నవంబరు 3: హైందవ సంస్కృతికి పురాణ ఇతిహాసాలు ప్రతిబింబాలని, వాటిని చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పయణి తెలిపారు. స్థానిక చర్చివీధి జీవకారుణ్య అన్నదాన సమాజంలో గత రెండు రోజులుగా స్కంద పురాణం పారాయణం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పురాణంలోని పలు ఘట్టాలను భక్తులకు వివరించారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం


విరాళమిచ్చినట్లు పత్రాన్ని అందచేస్తున్న సూపరింటెండెంట్

ఐరాల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానానికి నగిరికి చెందిన గోపి ఆదివారం రూ.1,00,116 విరాళం అందించారు. విరాళదాతకు సూపరింటెండెంట్ కోదండపాణి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆయనకు స్వామి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం


విద్యార్థినికి నగదు అందచేస్తున్న ఎస్పీ

గంగాధరనెల్లూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కాళేపల్లె హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని యశస్విని మూడవ బహుమతిని సాధించింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో యశస్వినిని ఎస్పీ మణికంఠ చందోలు ప్రత్యేకంగా అభినందించి, రూ.3వేలు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థిని యశస్వినితో పాటు తల్లిదండ్రులు దేవేంద్రన్, మీనాలను జిల్లా తెలుగుయువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దేవపత్ని ధనంజయ నాయుడు, హెచ్‌ఎం కేశవులురెడ్డి, టీచర్లు అభినందించారు.

రోడ్డుపై ప్రమాదకరంగా దిమ్మె


ప్రమాదకరంగా వున్న దిమ్మె

యాదమరి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బెంగళూరు - చెన్నై జాతీయ రహదారిపై పెద్ద రాతిదిమ్మె ప్రయాణికులను హడలెత్తిస్తోంది. వరిగపల్లె సమీపంలో జాతీయ రహదారిలో రోడ్డు పక్కన పెద్ద రాతి దిమ్మె అడ్డదిడ్డంగా ఉంది. రోడ్డుపై ఈ దిమ్మెను నిర్లక్ష్యంగా ఉంచడంతో రాత్రిపూట వేగంగా ప్రయాణించే వాహనాలు అదుపుతప్పితే ప్రమాదాలు జరిగి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత హైవే అధికారులు దిమ్మెను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

అదుపుతప్పి బోల్తాపడ్డ లారీ

- మొగిలి ఘాట్‌లో తృటిలో తప్పిన పెనుప్రమాదం


కొండను ఢీకొట్టి బోల్తాపడ్డ లారీ

బంగారుపాళ్యం, నవంబర్ 3(ఆంధ్రజ్యోతి): చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలోని మొగిలి ఘాట్‌లో ఆదివారం ఉదయం అదుపుతప్పి లారీ బోల్తాపడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బెంగళూరు వైపు నుంచి చిత్తూరు వైపు మొక్కజొన్న లోడుతో వస్తున్న లారీ మొగిలి ఘాట్ వద్దకు చేరుకోగానే బ్రేక్ ఫెయిలైనటు డ్రైవర్ గుర్తించాడు. జగమర్ల నుంచి మొగిలి వరకు పూర్తిగా రోడ్డు ఎక్కువగా డౌన్ ఉండడంతో లారీని డ్రైవర్ అదుపు చేయడానికి హ్యాండ్ బ్రేక్ వేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో డ్రైవర్ హారన్ మోగించుకుంటూ ముందరవెళుతున్న బస్సు, ఆటో, కార్లు, ద్విచక్ర వాహనాలను తప్పించుకుని రోడ్డుపక్కనే ఉన్న కొండను ఢీకొట్టాడు. దీంతో లారీ బోల్తా పడింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డారు. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ సమయంలో ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే పెను ప్రమాదం చోటు చేసుకునేదని ఇతర వాహనదారులు చర్చించుకున్నారు.

కృష్ణాపురం రిజర్వాయర్‌కు జల హారతి


జల హారతి ఇస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

వెదురుకుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం కృష్ణాపురం రిజర్వాయర్‌కు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జల హారతి ఇచ్చారు. రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే దృష్టికి అక్కడి సమస్యల గురించి తెలియజేశారు. రిజర్వాయర్ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కార్వేటినగరం టీడీపీ మండలాధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, ప్రధానకార్యదర్శి రాజేంద్ర రెడ్డి, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బీగాల రమేష్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్‌రాజు, కృష్ణాపురం రిజర్వాయర్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండయ్య, నాయకులు హేమంత్‌రెడ్డి, చిరంజీవి, సోమశేఖర్, శేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ సూరయ్యపాలెం గిరిజన కాలనీలో ఎమ్మెల్యే థామస్ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తా

పాలసముద్రం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అభివృద్ధిలో వెనుకబడి ఉన్న గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని ఆముదాల పంచాయతీ, కొత్తకండ్రిగ గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకునేవారికి అధినేత చంద్రబాబును కలిసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలో ఎక్కువ మంది ఓటర్లు టీడీపీ సభ్యత్వం తీసుకునేటట్లు చూడాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేఖర్‌రాజు, శివా నాయుడు, బాలాజీ యాదవ్, మణి నాయుడు, తంగరాజ్, అరుళ్‌నాధన్, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం


రాజ్‌కుమార్, అరుణాచలం

గుడిపాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛభారత్ మిషన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. జిల్లాలో ఆ సంఘ ఎంప్లాయిస్ కొత్త యూనియన్‌ను చిత్తూరు రెవెన్యూ భవన్‌లో ఆదివారం జరిగిన ఎస్‌బీఎం సమావేశంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, చిత్తూరు జిల్లా అసోసియేషన్ చైర్మన్ పీబీ బాలసుబ్రహ్మణ్యంల అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడిపాల మండలానికి చెందిన రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఏకాంబరం (కార్వేటినగరం), ప్రధాన కార్యదర్శిగా అరుణాచలం (నింద్ర), అదనపు కార్యదర్శిగా వాసు (శాంతిపురం), కోశాధికారిగా రుక్మిణి (పూతలపట్టు)లను ఎన్నుకున్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన వైసీపీ నాయకులు


తిరుపతికి బయలుదేరుతున్న వైసీపీ నాయకులు

గుడిపాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఆదివారం జరిగిన టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైసీపీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలానికి చెందిన వసంతాపురం సర్పంచ్ రజినీకాంత్, చీలాపల్లి మాజీ సర్పంచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో గుడిపాల నుంచి రెండు బస్సుల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు మధుసూదన రెడ్డి, రెడ్డెప్ప, మధుసూదన రాయల్, లడ్డు రెడ్డి, అమీన్ బాషా, డేవిడ్, కృష్ణమూర్తి యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందయ్య సేవలు చిరస్మరణీయం


గోవిందయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వెదురుకుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో 33 ఏళ్లు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం గోవిందయ్య సేవలు చిరస్మరణీయమని కార్వేటినగరం ఎంఈవో విజయకుమార్ అన్నారు. మండలంలోని కత్తెరపల్లె కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న గోవిందయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం కార్వేటినగరంలో జరిగింది. మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు గాజుల నాగేశ్వరరావు, గుర్రప్ప, వేణుగోపాల్, కిరణ్, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సమస్యలను పరిష్కరిస్తా

విజయపురం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కరెంటు సమస్యలను పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో ఏడీ వెంకటముని పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాథపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ సల్వానందం, లైన్‌మేన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ నాయుడికి సన్మానం



పెనుమూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): టీటీడీకి కొత్త చైర్మన్‌గా నియమించబడ్డ బీ.ఆర్.నాయుడును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పెనుమూరు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల కొండపై సామాన్యులకు సులభతరంగా దర్శనాలు కల్పించాలని బీ.ఆర్.నాయుడును కోరినట్లు తెలిపారు. పెనుమూరు మండలంలో ఆలయాల అభివృద్ధికి టీటీడీ ద్వారా సహాయ సహకారాలను అందించాలని విన్నవించినట్లు పేర్కొన్నారు.

జగన్నాథరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న టీడీపీ నాయకులు

పాలసముద్రం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కిడ్నాప్‌కు గురై మృతి చెందిన నరసింహాపురం టీడీపీ ఎంపీటీసీ జగన్నాథరాజు భార్య రాధికకు ఆదివారం చిత్తూరు టీడీపీ కార్యదర్శి వాసు నాయుడు రూ.50 వేలు అందించారు. ఆయన మాట్లాడుతూ జగన్నాథరాజు కుటుంబాన్ని పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. జగన్నాథరాజు కర్మక్రియలలో ఎమ్మెల్యే థామస్ పాల్గొని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, నాయకులు సాంబశివన్, తంగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన టీడీపీ మహిళా అధికార ప్రతినిధి


మీరాతో ముచ్చటిస్తున్న హోంమంత్రి అనిత

నగరి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నగరి నియోజకవర్గ పరిధిలోని వడమాలపేట మండలం ఏఎం పురంలో బాధిత చిన్నారి కుటుంబాన్ని పరామర్శించడానికి ఆదివారం వచ్చిన హోంమంత్రి అనితను రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి మీరా కలిసి ముచ్చటించారు. మూడు సంవత్సరాల చిన్నారిపై జరిగిన ఘటన గురించి మంత్రితో మీరా చర్చించారు.

సమాజాభివృద్ధికి కృషిచేయండి

చిత్తూరు కల్చరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): సమాజాభివృద్ధికి ముస్లింలు కృషి చేయాలని ఆధ్యాత్మిక ప్రబోధకులు అల్లమా మౌలానా అహ్మద్ నక్ష్ బంది తెలిపారు. ఆదివారం నగరంలోని కన్నయ్య నాయుడు ఆరీఫియా మసీదులో జరిగిన ఓ కార్యక్రమంలో ముస్లింలు మత సామరస్యంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఆయన వివరించారు. అనంతరం ఆయన ప్రవక్త కేశాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు ధర్మకర్త సజ్జాదా, ప్రభుత్వ ఖాజి కమాలుల్లా జుహారి, డివిజన్ ఖాజి నయీముల్లా, అహ్మదుల్లా, జమాలుల్లా, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మనీసమ్మ ఆలయ కుంభాభిషేకం


పూజల్లో పాల్గొన్న రోజా

నగరి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నగరి మండల పరిధిలోని బుగ్గకండ్రిగ గ్రామంలోని గ్రామదేవత మనీసమ్మ ఆలయ కుంభాభిషేకం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేద పండితులు గణపతి హోమం, 108 కలశాలను ఏర్పాటు చేసి అర్చన, అభిషేకాలు నిర్వహించారు. మాజీమంత్రి ఆర్కే రోజా అమ్మవారిని దర్శించుకున్నారు.

క్రైం కార్నర్

కార్డన్‌సెర్చ్‌లో 32 ద్విచక్ర వాహనాల సీజ్


ఓబనపల్లెలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీసులు

చిత్తూరు అర్బన్, నవంబరు 3: రెండో పట్టణ పోలీసులు ఆదివారం నగరంలోని ఓబనపల్లె పైకాలనీల్లో కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సీఐ నెట్టికంఠయ్య, ఎస్‌ఐ ప్రసాద్, సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన రికార్డులు ఉన్నాయా అని సరిచూశారు. 32 ద్విచక్ర వాహనాలకు సరైన రికార్డులు లేకపోవడతో స్వాధీనం చేసుకున్నారు. రికార్డులు చూపించిన తరువాత వాహనాలను తీసుకోవాలని సీఐ తెలిపారు.

ఆటో ఢీకొని ఒకరి మృతి


మృతుడు రాజా

బంగారుపాళ్యం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆండారెడ్డిపల్లి ఆదిఆంధ్రవాడకు చెందిన రాజా(55) ఆర్.ఆర్.నగర్ వద్ద రోడ్డు దాటుతుండగా బంగారుపాళ్యం నుంచి వెంకటగిరికి వెళుతున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజా తలకు తీవ్ర గాయాలు కావడంతో బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించి, మెరుగైన వైద్య నిమిత్తం 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజా మృతి చెందాడు. బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

పాలసముద్రం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్‌ఆర్‌ఆర్‌కండ్రిగలో దీపావళి పండుగ రోజు ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన గణపతి నాయుడు భార్య దొరసానమ్మ(67) ఆదివారం మృతి చెందినట్లు పాలసముద్రం ఏఎస్‌ఐ రవి తెలిపారు. పండుగ రోజు తమిళనాడులోని అత్తిమంజేరిపేటకు చెందిన ఏకాంబరం కుమారుడు జీవ ద్విచక్ర వాహనంలో వేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

బంగారుపాళ్యం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఆదివారం అరెస్టు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు రాగిమానుపెంట గ్రామంలోని బస్ స్టాప్ వద్ద అదే గ్రామానికి చెందిన ఢిల్లీ ప్రసాద్ మద్యం అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. అతడి వద్ద 47 మద్యం బాటిళ్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కారును ఢీకొన్న మోటర్ సైకిల్

● ఇద్దరికి తీవ్ర గాయాలు



గుడిపాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిలోని ఎంసీఆర్ క్రాస్ వద్ద ఆగివున్న కారును మోటర్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వేలూరు వైపు వెళ్తూ మార్గమధ్యంలో ఆగివున్న కారును, అదేవైపుగా వెళ్తున్న మోటర్ సైకిల్ ఢీకొంది. ఈ ఘటనలో మోటర్ సైకిల్‌పై వెళ్తున్న ప్రకాష్, కిరణ్‌కుమార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సంక్షిప్తంగా..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఐరాల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఐరాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నీరజ ఆదివారం తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని నాగమవాండ్లపల్లె, వడ్డిపల్లె, నాగమవాండ్లపల్లె ఎస్సీ కాలనీ, గోవిందరెడ్డిపల్లెలలో మరమ్మతు పనుల నిర్వహణ కోసం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సిబ్బందికి నేడు నైపుణ్య శిక్షణ

తవణంపల్లె, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నేడు కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రెడ్డిబాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం2.30గంటలకు ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

నైనేరమ్మకు ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం దేరాకండ్రిగ సమీపంలోని నైనేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన ఉభయదారులు ఎంఎస్ వెంకటేష్, సౌజన్య దంపతుల కుమార్తెకు తులాభారం వేశారు.